చెత్తను రోడ్లపై వేయొద్దు

విశాలాంధ్ర - కాకినాడ : పారిశుద్ధ్య కార్మికుల సమ్మెను దృష్టిలో ఉంచుకొని చెత్తను రోడ్లపైన, డ్రైనేజీలలోను వేయకుండా ప్రజలు, వ్యాపారులు తమ వంతు సహకారం అందించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహా రావు కోరారు. శుక్రవారం ఆయన కాకినాడ మెయిన్ రోడ్డు, పెద్ద మార్కెట్, జ్యోతుల మార్కెట్, లక్ష్మీనారాయణ కంపెనీ ప్రాంతాలలో ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్‌తో కలిసి పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొన్నిచోట్ల వ్యాపారులు చెత్తను రోడ్లపై వేయడాన్ని గుర్తించారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ...శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు వ్యాపారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా అవగాహన కల్పించాలని కోరారు. ఎక్కడైనా చెత్తను రోడ్లపై వేస్తే సంబంధిత వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని, జరిమానాలు విధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, శానిటరీ సెక్రటరీలు, ఇన్స్పెక్టర్లకు పలు సూచనలు ఇచ్చారు. కమిషనర్ వెంట శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ వి.రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

తనకు ఎంపీగా పోటీ చేసే ఆలోచన లేదు

-మెగా డైరెక్టర్ వివి వినాయక్

విశాలాంధ్ర - చాగల్లు : ఇటీవల తన బంధువుల వివాహ కార్యక్రమంలో పాల్గొనడానికి మెగా డైరెక్టర్ వి వి వినాయక్ చాగల్లు గ్రామానికి విచ్చేశారు. ఆయన గ్రామంలోని పలు కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన ఎంపీ టికెట్ ఆశించే వారిలో తాను ఉన్నట్లు వచ్చే వార్తల్లో నిజం లేదన్నారు.తాను ఆ దిశగా ఆలోచన చేయట్లేదన్నారు.వివి వినాయక తాజా వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో వస్తున్న కథనాలకు తెరదించినట్టయ్యింది. స్థానిక యువత ఆయనతో సెల్ఫీలు దిగడానికి పోటీ పడడం చూస్తే మాత్రం సినిమా ఇండస్ట్రీలో ఆయన క్రేజ్ నేటికీ తగ్గలేదని చెప్పవచ్చు.

సాంప్రదాయాలు పాటించండి

విశాలాంధ్ర - తాళ్ళపూడి : సంక్రాంతి సందర్భంగా ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలు పాటించాలి తప్ప జూదాలు, కోడిపందాలు వంటి వాటి జోలికి పోవద్దని అధికారులు కోరారు. ఈ మేరకు సంఘ వ్యతిరేక కార్యక్రమాలను చేపట్టే వారిపట్ల అమలు చేయాల్సిన కార్యక్రమాలు, చట్ట పరమైన చర్యలు వంటి అంశాలపై తహసీల్దార్ రాధిక, ఎంపీడీఓ టి.బి.వి. రమణ, ఏఎస్సై ప్రసాద్ అవగాహన కల్పించారు. సచివాలయ సిబ్బంది, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాడుకుని వదిలేయడంలో జగన్ సిద్ధహస్తుడు

విశాలాంధ్ర - అనపర్తి : వైసిపి మునిగి పోతున్న నావ అని, దిక్కు తోచక తమ కుటుంబాన్ని చంద్రబాబు, లోకేష్ విడదీస్తున్నారని జగన్మోహన్ రెడ్డి గగ్గోలు పెట్టడం సరైన విధానం కాదని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం రామవరంలో నల్లమిల్లి విలేకరులతో మాట్లాడుతూ తల్లి, చెల్లినే కాకుండా అన్ని వ్యవస్థలను ఎన్నికల ప్రయోజనాల కోసం వాడుకుని వదిలేయడంలో జగన్ సిద్ధ హస్తుడని అన్నారు. .ఈ సమావేశంలో టిడిపి నేతలు నల్లమిల్లి సుబ్బారెడ్డి,యువనేత సత్య తదితరులు ఉన్నారు.

మెట్రోకెమ్ ఛైర్మన్‌ను కలిసిన ఎస్వీబీసీ అడ్వైజర్

విశాలాంధ్ర - అమలాపురం : ప్రముఖ పారిశ్రామికవేత్త, మెట్రోకెమ్ చైర్మన్ డాక్టర్ నందెపు వెంకటేశ్వరరావును టీటీడీ ఎస్వీబీసీ అడ్వైజర్ అడపా దుర్గ అమలాపురంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. మారుమూల ప్రాంతంలో పుట్టి ఉన్నతస్థాయికి ఎదిగి కోనసీమ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని దుర్గ అభినందించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కంపెనీలు స్థాపించి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలుకు నందెపు అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేసి సత్కరించారు.

మాజీ ఎంపీ తోటకు ఘన నివాళులు

విశాలాంధ్ర - పెద్దాపురం : కాకినాడ పార్లమెంట్ సభ్యులుగా, పెద్దాపురం ఎమ్మెల్యేగా తోట గోపాలకృష్ణ పెద్దాపురం నియోజకవర్గానికి అందించిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. మండలంలోని కాండ్రకోటలో శుక్రవారం గోపాలకృష్ణ 12వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ జోకా నానాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో పలువురు వక్తలు మాట్లాడుతూ నియోజకవర్గం, కాకినాడ పార్లమెంట్ పరిధిలో పలు ప్రాంతాలను అభివృద్ధి చేసిన ఘనత తోట గోపాలకృష్ణకే దక్కుతుందన్నారు. అటువంటి నేతను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తొలుత ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నూకాలమ్మ దేవస్థానం చైర్మన్ గవరసాని వీరాస్వామి, ఎంపీటీసీ జాగు వీరభద్రరావు, చిక్కం జగ్గరాజు, ఊటా నాగన్న తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి

విశాలాంధ్ర - పెద్దాపురం: త్వరలోనే పట్టణ ముస్లిం సోదరుల సౌకర్యార్థం కళ్యాణ మండప నిర్మాణానికి చర్యలు చేపడతానని ఏపీ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. స్థానిక కబడ్డి వీధి జామియా మసీదులో శుక్రవారం నిర్వహించిన ముస్లిం సోదరుల ప్రార్థనల్లో దొరబాబు మాట్లాడారు. ఈసందర్భంగా అగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దొరబాబు మాట్లాడతూ టీటీడీ కళ్యాణ మండపం పక్కన ఉన్న పాత మీ సేవా కేంద్ర భవనాన్ని పునఃనిర్మాణం చేపట్టి ముస్లిం సోదరుల కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టేందుకు తగు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. దీనికి సమారు 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తానని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులు దొరబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, ఊబా జాన్ మోజెస్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, బషీర్, ఖాదర్, మక్బుల్ జానీ, మౌలనా, సతార్, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

బీసీ సామాజిక చైతన్య సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఆలమూరు : బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన విశాఖపట్నంలో జరగబోయే బీసీ సామాజిక చైతన్య సభను విజయవంతం చేయాలని కొత్తపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ అన్నారు. శుక్రవారం

ఆలమూరు మండలంలోని జొన్నాడలో స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

సత్తిబాబు గౌడ్ మాట్లాడుతూ ఆదివారం జరిగే బిసి సభలో రాష్ట్ర స్థాయి బిజెపి నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు చొల్లంగి త్రినాధరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాది సత్తిబాబు, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రిలో మున్సిపల్ కార్మికుల సమ్మె ఉధృతం

- ఎంపీ కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు
- సమ్మె పై ముఖ్యమంత్రితో మాట్లాడుతా : ఎంపీ భరత్

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : రాష్ట్ర వ్యాపిత మున్సిపల్ కార్మికుల సమ్మె రాజమండ్రిలో వేడెక్కింది. శనివారం నుండి బయట వ్యక్తులను నియమించి పనిచేయించాలని వార్త రావడంతో అకస్మాత్తుగా మున్సిపల్ కార్మికులు పెద్దఎత్తున ఎంపీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఎంపీ వచ్చేవరకు నినాదాలతో మారుమ్రోగింది. అనంతరం ఎంపీతో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పనిముట్లు కొనుగోలు చేయుటకు నిధులు లేవు, కోవిడ్, టాయిలెట్ వర్కర్లకు జీతాలు లేవు, ప్రత్యామ్నాయ పనులు చేయుటకు నగరపాలక సంస్థ కమిషనర్ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఆయన అన్నారు. ఎంపీ మాట్లాడుతూ తాను ముఖ్యమంత్రి తో మాట్లాడి సమ్మె పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమం లో ఏఐటియుసి జిల్లా కన్వీనర్ కుంద్రపు రాంబాబు , సీపీఐ నగర కార్యదర్శి కొండలరావు, యూనియన్ ఏఐటీయూసీ నాయకులు రెడ్డి రమణ, ముత్యాలు మురళీకృష్ణ, బంగారు నాగేశ్వరరావు, ధనుల దుర్గమ్మ, ముత్యాల నందకిషోర్, బంగారు గిరి, కాకి శారద, ఎం శివ, గోడం గిరి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

కార్మికుల భిక్షాటన

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ సంఘం) స్వతంత్ర సంఘాల జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం రాజమండ్రిలో

మున్సిపల్ కార్మికులు భిక్షాటన నిర్వహించారు. ఉదయం స్థానిక రెల్లిపేట నుండి ప్రారంభమైన ప్రదర్శన నగరపాలక సంస్థ కార్యాలయం వద్దకు చేరుకుంది. ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం 26 వేల రూపాయలు మంజూరు చేయాలని, సీయల్స్, క్యాజువల్ అమలు చేయని మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ పరిష్కరించాలని తదితర నినాదాలు చేశారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘం స్వతంత్ర సంఘాల జేఏసీ కోరగా అందులో కేవలం డ్రైవర్స్ అండర్ గ్రౌండ్ వర్కర్స్ మలేరియా వర్కర్స్ కు మెడికల్ అలవెన్స్ వర్తింపజేస్తామని, పర్మినెంట్ చేయమని, జీతాలు పెంచమని ప్రభుత్వం మొండి వైఖరి వ్యవహరించడంతో తప్పనిసరిగా సమ్మెకు వెళ్తున్నామని పారిశుద్ధ్య కార్మికుల చేస్తున్న సమ్మెకు ప్రజల సహకరించా లని కోరారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కుంద్రపు రాంబాబు మాట్లాడుతూ మున్సిపల్ పాశుధ్య కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటున్నదని అన్నారు. వారిని తక్షణమే పర్మినెంట్ చేయాలని అన్నారు. ప్రభుత్వం పెంచుతున్న అధిక ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయా లని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆప్కాస్ కార్మికులకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిం చాలని ప్రసాద్ అన్నారు. సీపీఐ నగర కార్యదర్శి వి. కొండలరావు మాట్లాడుతూ సమ్మె చేస్తున్న ఆప్కాస్ కార్మికులందరికీ పర్మనెంట్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున సంపూర్ణ సహకారం మద్దతు ఉంటుందని అన్నారు. ఏఐటీయూసీ నాయకులు రెడ్డి రమణ, ముత్యాలు మురళీకృష్ణ, బంగారు నాగేశ్వరరావు, ధనుల దుర్గమ్మ, ముత్యాల నందకిషోర్, బంగారు గిరి, కాకి శారద, ఎం. శివ, గోడం గిరి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోటలో: మున్సిపల్ కార్మికుల మూడవరోజు నిరాహారదీక్ష శిబిరం వద్ద మున్సిపల్ కార్మికులు భారీగా పాల్గొన్నారు. శిబిరంలో మహిళా కార్మికులు కూర్చుని మున్సిపల్ కార్మికుల న్యాయమైన కోరికలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాకినాడ సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సిపిఐ పట్టణ కార్యదర్శి

పెద్దిరెడ్డి సత్యనారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు ఏలిసెట్టి రామదాసు తదితరులు మాట్లాడారు. సిపిఎం పట్టణ కార్యదర్శి కరణం ప్రసాదరావు రిలే నిరాహారదీక్ష శిబిరం వద్దకు చేరుకుని కార్మికులకు సంఘీభావం తెలియజేసి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ యూనియన్ నాయకులు బొచ్చ శీను, కసింకోట ఆనందరావు, కసింకోట కిషోర్, కౌలు వరమ్మ, సింగంపల్లి పద్మ, బంగారు కొండమ్మ, చెన్నా నాగ మనీ, బంగారు లావణ్య, సత్తిబాబు, ఆజారి లావరాజు, వెంకటేశు, ఎన్వి నాగేంద్ర, మిర్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో నల్ల రిబ్బన్లతో నిరసన : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్వతంత్ర సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె మూడో రోజుకు చేరుకుంది. నల్ల రిబ్బన్లు మూతికి కట్టుకుని కార్మికులు నిరసన తెలిపారు. సమ్మెకు ముఖ్య అతిథులుగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కిర్ల కృష్ణారావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. కృష్ణారావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మూగబోయిందని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని, రెండు మార్లు చర్చలకు పిలిచినా డిమాండ్లు అంగీకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ స్మార్ట్ సిటీ పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా ఉందని, అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కరించాలని 3 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమ్మెకు జనసేన పార్టీ పీఏసీ సభ్యులు ముత్తా శశిధర్ బృందం మద్దతు పలికి మున్సిపల్ కార్మికుల సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేశారని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి సత్యనారాయణ, నక్క లక్ష్మణ్, జనిపల్లి అప్పన్న, కటారి సత్యనారాయణ, సుబ్బలక్ష్మి, లావా తల్లి, ములికి సత్య నారాయణ, ములికి అప్పన్న, హరి, సమ్మెకు పర్మనెంట్ ఎంప్లాయిస్ బొబ్బిలి ఈశ్వరరావు, దళై ప్రకాష్, 14 సర్కిల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాకినాడలో : మున్సిపల్ కార్మికుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న

నిరవధిక సమ్మెలో భాగంగా రామచంద్రపురంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మూడోరోజు సమ్మె జయప్రదమైంది. శుక్రవారం దీక్షా శిబిరాన్ని రామచంద్రపురం మున్సిపల్ వర్కర్ యూనియన్ సలహాదారుడు వడ్డాది రాజు, ఆర్టీసీ యునైటెడ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పిఎస్ నారాయణ, సిపిఐ నాయకులు పెద్దిరెడ్డి రాము ప్రారంభించారు. ఈ దీక్ష శిబిరాన్ని గవర్నమెంట్ హాస్పటల్ హెల్త్ వర్కర్స్ యూనియన్ నాయకులు ముత్యాల గణపతి, గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు రామకృష్ణ, రామచంద్రపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ శాసన మండలి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ విధానాన్ని ఖండించారు. దీక్షా శిబిరంలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగుల నాయకులు మీసాల గోపి, వడ్డాది సతీష్ కుమార్, ఎన్. వీర వెంకట సత్యనారాయణ, మాడుగుల శీను, బండి నారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

పిఠాపురంలో: మున్సిపల్ కార్మికులు తమహక్కుల సాధనకు చేపట్టిన నిరవధిక సమ్మె మూడవ రోజు కొనసాగింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన సమ్మెలో అర్ధనగ్న ప్రదర్శనరూపంలో నిరసనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సాకా రామకృష్ణ పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆప్కోస్ కార్మికుల ఆకలి బాధతో రోడ్డెక్కి హక్కు కోసం అర్థిస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జాలికనికరం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలే పరిష్కరించలేకపోతున్నారని అన్నారు. ఇదేనా మాట తప్పని హుందా తనం అని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో యూనియన్ పారిశుద్ధ్య, డ్రైవర్స్, సులభకాంప్లేక్స్ కార్మికులు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర - అమలాపురం : ఔవుట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి లేదా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎ. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్మికులు గొంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో కార్మికులకు ఇచ్చిన హామీలు మేరకు మన ప్రభుత్వం అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని కార్మికులు అడుగుతున్నారని, కార్మికులు ఐక్యంగా పోరాడితే విజయం తథ్యమని తెలిజేసారు. సత్తిబాబు మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల జేఏసీగా ఐక్యతతో ముందుకు పోవాలని దీనికోసం ఉమ్మడి కార్యాచరణ నిర్ణయించుకొంటామని ప్రకటించారు.

పింఛన్ల పంపిణీలో దేశానికే ఆదర్శం సీఎం జగన్మోహన్‌రెడ్డి

-ఏపీ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ దొరబాబు

విశాలాంధ్ర - పెద్దాపురం : అర్హులకు ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేయడంలో దేశానికి ఆదర్శంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నిలుస్తారని ఏపీ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. పెద్దాపురం మండలానికి సంబంధించి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన నూతన పింఛన్లు లబ్ధిదారులకు శుక్రవారం విడివిడిగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పెంకే సత్యవతి అధ్యక్షతన జరిగిన సభలో దొరబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గతమెన్నడూ లేని విధంగా పార్టీ రహితంగా పింఛన్లు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గవరసాని సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కంటే వీర్రాఘవరావు అనంతరం నూతన పింఛన్ ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, ఈఓపీఆర్డి రాజశేఖర్, గృహ సారథుల మండల కన్వీనర్ గోపు మురళి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ అయిన **చీపురుపల్లి దుర్గాప్రసాద్** తన ఇంటి తాలూకా ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెంబరు 3982/1967 మరియు తన ఇంటికి సంబంధించిన బిల్డింగ్ ప్లాన్, ప్రొసీడింగ్స్ నెంబరు B.A.NO 745/2004/D4/G గల కవర్ తో ది 29.12.2023 న జిరాక్స్ నిమిత్తం దేవి చౌక్ కి వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినవి. కావున ఎవరికైనా దొరికిన యెడల కింది అడ్రస్‌కు తెలియపరచవలెను.

CH. సునీత దేవి, హైకోర్టు అడ్వకేట్ (AP)
LG షోరూం ప్రక్కన, తాడితోట జంక్షన్,
రాజమహేంద్రవరం సెల్ : 9393222555

అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - రాజోలు : గత 24 రోజుల నుండి నిరవధికంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరిం చాలని ఫుడ్ కమిషన్ రాష్ట్ర మాజీ సభ్యుడు నాగ బత్తుల శ్రీనివాసరావు, ఎఐటియుసి నాయకులు దేవ రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేసారు. శుక్రవారం రాజోలు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు వారు మద్దతు తెలిపారు. అంగన్వాడీలేమీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అంగన్వాడీ హెల్పర్ గానీ, కార్యకర్తగాని ఎవరైనా చనిపోతే కారుణ్య నియామకం ప్రకారం వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని తదితర డిమాండ్లతో సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరితో వ్యవహరించడం ఇది తగదని తక్షణం వారి డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని కోరారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఉచిత బస్సు ప్రయాణ హామీపై పునరాలోచించాలి

విశాలాంధ్ర - రాజమండ్రి : అధికార, ప్రతిపక్ష పార్టీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీపై పునరాలోచించా లని ఆటో వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. వామనమూర్తి రాజమండ్రిలో ఒక ప్రకటనలో కోరారు. 2024 ఎన్నికలలో గెలుపు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇచ్చిన హామీపై సుమారు 10 లక్షల మంది ఆటోలు టాటా మేజిక్ వ్యాన్లు జీప్ డ్రైవర్లు మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంపై ఆటో డ్రైవర్లకు జీవన ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డీజిల్, పెట్రోల్, నిత్యవసర వస్తువుల ధరలు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ టైర్లు విడిభాగాల ధరలు భారీగా పెంచాయని అన్నారు. డీజిల్ పెట్రోల్ ఆటో విడిభాగాలపై వేస్తున్న జీఎస్టీ పన్నులను రద్దు చేయాలని, డ్రైవర్లకు పీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డ్రైవర్లు ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గోపాలపురం : కార్మిక, కర్షక, శ్రమజీవుల హక్కులపై నిరంతరం వాస్తవాలను వెలుగులోకి తెచ్చిన దినపత్రిక విశాలాంధ్ర అని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాల పురం నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజు, మాజీ మంత్రి కేఎస్ జవహర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అన్న క్యాంటీన్ వద్ద విశాలాంధ్ర 2024 క్యాలెండర్ ఆవిష్కరణ తెదేపా నాయకులు జవహర్, మద్దిపాటి వెంకటరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేఎస్ జవహర్, వెంకట్ రాజు మాట్లాడుతూ పత్రికా రంగంలో సమాజంలోని అన్యాయాలను అక్రమాలను వాస్తవ కథనాలను రాసి చైతన్య పరిచిన పత్రిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, జేష్ఠ శ్రీధర్, కాట్రగడ్డ సురేష్, శ్రీనివాసరావు, ఇల్లూరి రాంబాబు, కోడూరి రఘురాం, నూతంగి దొరబాబు, భూరెడ్డి వాసు, మాజీ ఎంపిటిసి కోనపోం ప్రసాద్ బాబు, విశాలాంధ్ర రిపోర్టర్ కే మాణిక్యం పలువురు నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందాలంటే సీఎంగా జగన్ ఉండాలి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : గత నాలుగున్నర ఏళ్లుగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా అందాలంటే రాబోయే ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మళ్ళీ సీఎంగా జగన్‌ను ఎన్నుకోవాలని కాకినాడ ఎంపి వంగా గీత, పిఠాపురం ఎమ్మెల్యే దొరబాబు కోరారు. శుక్రవారం కొత్తపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన పెంచిన పెన్షన్లు, కొత్త పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ ఎంపి వంగా గీత మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం అంటే ఏమిటో తెలిపిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని చెప్పారు. అనంతరం కొత్తపల్లి మండలంలో కొత్తగా 192 మందికి పింఛన్లు మంజూరు కాగా వారికి రు. 3కోట్ల రూపాయల చెక్‌ను అందచేశారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను కూడా పంపిణీ చేశారు. ఎంపీపీ కారే సుధా, వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, సురేష్ కుమార్, అనాల సుదర్శన్, రావు చిన్నారావు, కే శ్రీను, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, వైసీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు పడాల రామారావు శతజయంతి

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం : ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యాన శనివారం ఉదయం 10 గంటలకు రాజమహేంద్రవరం పట్టణంలోని కందుకూరి వీరేశలింగం ఆస్తిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పడాల రామారావు శతజయంతి కార్యక్రమం జరుగుతుందని అరసం జిల్లా అధ్యక్షులు పడాల వీరభద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్య అకాడమి తెలుగు సలహా మండలి సభ్యులు మందలపర్తి కిషోర్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో అతిథులుగా ఏపీ పాఠశాల విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ చైర్మన్ ఆకుల రామలింగేశ్వరరావు, అరసం జిల్లా గౌరవ అధ్యక్షులు కర్రి రామారెడ్డి, కార్మికోద్యమ నేత, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదరి జి.ఓబులేసు, వల్లూరు శివప్రసాద్, పెనుమాకుల భాస్కరరావు, తరపట్ల సత్యనారాయణ, వాడ్రేవు సుందరరావు, అరసం జాతీయ ప్రధానకార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ, తోటకూర వెంకట నారాయణ, బీహెచ్‌వీ రమాదేవి, ఆర్వీ సూర్యనారాయణరాజు, పీవీబీ సంజీవరావులు పాల్గొంటారని తెలిపారు.

పురపాలక సంఘం - అమలాపురం
ఆర్.ఓ.సి.నెం.758/2020-ఇ1. తేది. 05.01.2024

ఇ-ప్రొక్యూర్‌మెంటు షార్టు టెండరు నోటీసు

అమలాపురం పురపాలక సంఘ పరిధిలో సాధారణ నిధులతో ఏడు (07) పనులకు **రూ.67.31** లక్షలతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా షార్టు టెండరు పిలువబడినది.
టెండరు షెడ్యూల్ డౌన్ లోడింగ్ ప్రారంభ **తేది. 05-01-2024. సా.7.00ల నుండి**
ముగింపు తేది. 20.01,2024 సా.4.00ల వరకు
మిగిలిన వివరములు **www.tender.apeprocurement.gov.in** వెబ్‌సైట్ నందు చూడగలరు.

కమీషనరు
అమలాపురం పురపాలక సంఘం

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.ఐ. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.
బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :
తూర్పు గోదావరి జిల్లా (పాత) : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచి, డోర్ నెం. 21-1-1, మొదటి అంతస్తు, తుమ్మలవ, దేవిచౌక్, కోర్లంపేట, రాజమండ్రి, తూ.గో. జిల్లా, ఏ.పి. పిన్: 533 101. **ఫోన్: 0883-2475827. తేది: 16-01-2024, మధ్యాహ్నం 2:00 గంటలకు.**
అమలాపురం : 4624 4637 4644 4706 4738 4739 4749 4770 4775 4808 4812. **గొల్లప్రోలు :** 1907 5935 8923 8930 9006 9028 9037 9074 9116 9160 9173 9180 9182 9204 9209 9216 9232 9234 9253 9254 9255 9318 9323 9352 9362 9368 9378 9410 9430 9479 9523 9559 9567 9568 9571. **కాకినాడ:** 4668 4835 5375 5380 5381 5432. **కత్తిపూడి :** 1644 1672 1678 1704 1733 1880 1953 1962 1980 2018 2019 2041. **మల్కిపురం :** 12315 12393 12438 12477 12485 12486 12488 12490 12492 12493 12535 12536 12547 12551 12552 12553 12554 12582 12609 12618 12694 12698 12705 12719 12730 12733 12735 12755 12758 12777 12789 12806 12852. **రాజమండ్రి :** 9092 9112 9113 9114 9225 9235 9269 9282 9304 9317 9367 9380 9385 9422 9491 9497 9505 9507. **తుని :** 12424 12581 12594 12643 12705 12773 12778 12794 12808 12809 12811 12812 12813 12814 12832 12834 12835 12836 12854 12866 12882 12892 12905 12906 12920 12941 12952 12958 12966 12970 12994 13093 13120 13125 13127 13132 13200 13214 13228 13231 13236. **యానం:** 5060 5072 5084 5098 5099 5101 5102 5103 5104 5108 5118 5128 5154 5167 5171 5180 5277 5279 5296 5367 5381 5388 5389 5399 5404.
నోట్: 1) వేలంలో పాల్గొనదలచినవారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చేస్నినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేది, స్థలం మార్చుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం 15-01-2024వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : 0866-2435456
తేది: 06-01-2024 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-పెదవేగి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని అనేక కార్యక్రమాలను చేపడుతున్న దని చక్రాయగూడెం సర్పంచి సింహాద్రి బేబీ అన్నారు. శుక్రవారం పెదవేగి మండలం చక్రాయ గూడెం పంచాయితీ పరిధిలోని కే కన్నాపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఉచితంగా అందించే వైద్య సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈర్పుగంటి రమేష్, గ్రామ వైసీపీ నాయకులు బొల్లు లక్ష్మణరావు, కట్ట నాగయ్య, జోగి సూర్యచంద్రరావు, మారగాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర - తణుకు : తణుకు పట్టణంలో అయోధ్య రామయ్య అక్షింతలను ఇంటింటికి శుక్రవారం పంపిణీ చేశారు. బిజెపి పార్టీ తణుకు పట్టణ కార్యదర్శి బొల్లాడ నాగరాజు మాట్లాడుతూ అయోధ్యలో శ్రీ సీతారాములను పూజించిన అక్షింతలు పవిత్రంగా స్వీకరించి నిత్యం పూజలు చేసి, వాటితో పాటు సీతారాముల చిత్రపటం, అయోధ్య రామయ్య ఆహ్వాన పత్రం, స్వామివారి ఆశీర్వచనం ఇంటింటికి ప్రసాదంగా అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూమత ప్రచారకులు, స్థానిక రామాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పట్టంశెట్టి బాపూజీ, ఉపాధ్యక్షులు ఆకుల సూరిబాబు, కమిటీ సభ్యులు భీమనాథుని సుబ్బారావు, రామశెట్టి సత్యనారాయణ, బిజెపి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బందికి టీడీపీ నాయకుల మద్దతు

విశాలాంధ్ర - లింగపాలెం : అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు తెలుగుదేశం నాయకులు మద్దతు తెలిపారు. లింగపాలెంలో సిబ్బంది చేస్తున్న సమ్మె శిబిరానికి తెలుగుదేశం పార్టీనాయకులు సొంగా రోషన్, పిల్లల శ్రీనివాస్‌యాదవ్, పల్లె శ్రీను తదితరులు చేరుకుని సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ సిబ్బంది పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని జగన్ ప్రభుత్వాన్ని నమ్మే స్థితిలో ప్రజలులేరని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు బి.జె.ఎస్.కుమారి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మరో రావణాసురుడు

విశాలాంధ్ర,-వీరవాసరం: చంద్రబాబు మరో రావణాసురుడు లాంటివాడని, అతని మాటలను నమ్మి ప్రజలు మరోసారి మోసపో వద్దని, రాజకీయాల్లో విశ్వసనీయ తకు, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటం వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి మాత్రమే సాధ్యమైందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. నూతన పెన్షన్, పెంపు కార్యక్రమం శుక్రవారం వీరవాసరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ను 250 చొప్పున పెంచుకుంటూ మూడు వేలకు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రికి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని పేర్కొన్నారు. వీరవాసరం మండలంలో నూతనంగా 171 పెన్షన్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. మండలం మొత్తం మీద 8 వేల 860 పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే జ్యోతి. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి నాగ దుర్గా మల్లేశ్వరరావు, వీరవాసరం గ్రామ సర్పంచ్ చికిలే మంగతాయారు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మండల వైసీపీ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్, గొలగాని సత్యనారాయణ గూడూరి ఓంకారం, కడలి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యా భవన్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : తెలుగువారి సంప్రదాయలను, సంస్కృతిని రాబోయే తరంవారికి కళ్ళకు కట్టినట్టుగా వివరిస్తూ సంతోషాల లోగిళ్ళలో భోగి మంటలతో, గంగిరెద్దు ఆటలతో, జానపద నృత్యాలతో, సంప్రదాయ దుస్తులతో సంక్రాంతి పండుగ పెదతాడేపల్లిలోని భారతీయ విద్యా భవన్‌లో శుక్రవారం ముందస్తుగా నిర్వహించారు. విద్యార్థులు అలరించిన నృత్యాలు, ఉపాధ్యాయులు తయారు చేసిన వివిధ రకాల ప్రాచీన దేవాలయాలు, వ్యవసాయ పనిముట్లు, రైతుల వేషదారణ, గాలిపటాలు, భోగిపళ్ళు, హరిదాసు వేషధారణ, పిట్టలదొర, గోరింటాకు, సోది సుబ్బక్క, బుర్రకథ, తోలుబొమ్మలాట, బుడబుక్కల, కోయిదొర, సన్నాయిడోలు బృంధం, కథాకళి, ఆంధ్ర పిండివంటు పలువురిని అలరించాయి. ఈ సందర్భంగా విద్యాభవన్ చైర్మన్ చెరుకువాడ రంగనాధరాజు మాట్లాడుతూ ప్రాచీన ఆధునిక, అహార నియమాలు శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం అవర్చుకుని విద్యార్థి స్థాయి నుంచే ఉన్నతమైన స్థితికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కృష్ణంరాజు, ట్రెజరర్ గ్రంధి వరప్రసాద్, కమిటీ సభ్యులు మూర్తి, నాగేశ్వరరావు, శివరారాజు, ప్రిన్సిపాల్ రాజీవ్ కుమార్ శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆచంట పర్యటనకు ప్రజలు తరలి రావాలి

విశాలాంధ్ర - పెంటపాడు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆచంట పర్యటన సందర్భంగా జన సమీకరణ లో భాగంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి వలవల మల్లికార్జునరావు (బాబ్జి), నియోజకవర్గ పరిశీలకులు నక్కా చిట్టిబాబు, పెంటపాడు మండల పరిశీలకులు కాశీ నవీన్ కుమార్, తాడేపల్లిగూడెం రూరల్ మండల పరిశీలకులు షేక్ సుభాన్,పెంటపాడు మండల తెదేపా అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు, లు ఆకుతీగపాడు చేరుకొని గ్రామ నాయకులు ఆకుతీగపాడు బాబు,బుద్దన ధనరాజు, కొల్లూరి నాగరాజులు, పడాల ఉమశంకర్, మరియు కార్యకర్తలు తో మాట్లాడుతూ ఆదివారం రోజున ఆచంట లో తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు లక్ష మందితో నిర్వహిచే బహిరంగ సభకు మన నియోజకవర్గం నుండి తెలుగుదేశం,జనసేన పార్టీల నుండి ఎక్కువ మంది జనసమీకరణ చేసి ఆచంట సభా ప్రాంగణం మొత్తం తాడేపల్లిగూడెం ప్రజలే ఉన్నారా అనేలా భారీగా తరలి వెళ్లాలన్నారు.ఆకుతీగపాడు గ్రామం నుండి మీరు కూడా 500 మంది తక్కువ కాకుండా తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గంధం సతీష్, షేక్ బాజీ, ముప్పిడి రమేష్, మరియు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

విశ్రాంతి ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- నూజివీడు టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం 2024 క్యాలెండర్ ను నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ శుక్రవారం ఆవిష్కరించారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సమక్షంలో డి.ఎస్.పి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బి ఎం సింగ్, ప్రధాన కార్యదర్శి బందారు సత్యనారాయణ, కోశాధికారి పలగాని పిచ్చయ్య, లతోపాటు వై ఉయ్యూరు కుమార్, పర్వతనేని మాధవరావు, య డవల్లి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పత్రికా రంగంలో విశాలాంధ్రకు విశిష్ట స్థానం

విశాలాంధ్ర - భీమడోలు: పత్రికా రంగంలో విశాలాంధ్రకు విశిష్ట స్థానం ఉందని డాక్టర్ హనుమాన్ బాబు అన్నారు. శుక్రవారం భీమడోలులో విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఈ సందర్భంగా హనుమాన్ బాబు మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ప్రజలను చైతన్యపరిచే విధంగా విశాలాంధ్రలో వ్యాసాలు వస్తాయన్నారు. విలువలు విశ్వసనీయతకు మారుపేరు విశాలాంధ్ర అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం విశాలాంధ్ర పత్రిక ద్వారా విలువైన సూచనలు అందజేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర విలేఖరి చిన్న రాజు, ఆర్జా ప్రసాద్, శంకర్ రెడ్డి, ఇతర మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధి సదస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర- ఏలూరు : జనవరి 9వ తేదీన జరిగే జిల్లా సమగ్రాభివృద్ధి సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక పవర్ పేటలోని ఉద్దరాజు రామం భవనంలో శుక్రవారం జిల్లా సమగ్ర అభివృద్ధి సదస్సు కరపత్రాలు ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ 9వ తేదీన ఉదయం 11 గంటలకు ఆర్.ఆర్.పేటలో గల శ్రీ కాశీవిశ్వేశ్వర కళ్యాణమండపంలో ఏలూరుజిల్లా సమగ్రాభివృద్ధి పేరుతో జరుగే సదస్సులో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లాలో ఉన్న వనరులు, అవకాశాలు, వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక విడుదల చేస్తామని చెప్పారు. జిల్లా సమగ్రాభివృద్ధి సదస్సుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, ఎం.ఎల్.సి.లు కె. లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర నాయకులు, జిల్లా ప్రముఖులు, మేధావులు పాల్గొని తమ అభిప్రాయలు,సలహాలు అందచేస్తారన్నారు.ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. కిషోర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.రామకృష్ణ, పాల్గొన్నారు. చేతి వృత్తి దారుల జిల్లా సమన్వయకర్త పి. ఆదిశేషు, ఆఫీస్ కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆర్.కృష్ణయ్యకు బీసీల గురించి మాట్లాడే అర్హత లేదు

విశాలాంధ్ర - పాలకొల్లు : బిసిలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తాకట్టు పెట్టి రాజ్యసభ సభ్యత్వం తీసుకున్న ఆర్.కృష్ణయ్య ఏపీలో బిసి సంక్షేమం గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ పేర్కొన్నారు. వైసీపీ పాలనలో బిసి సంక్షేమం అద్భుతంగా ఉందని కృష్ణయ్య ప్రకటించడాన్ని ఆయన తప్పుబట్టారు. శుక్రవారం పాలకొల్లు ప్రెస్ క్లబ్ లో శుక్రవారం నాడు శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. బిసి ఉద్యమ నేతగా ఉన్న కృష్ణయ్య తెలంగాణ సిఎం అభ్యర్థిగా టిడిపి అధినేత చంద్రబాబు చేసిన ప్రకటనతోనే రాజకీయంగా గుర్తింపు పొందారని ఆయన గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 74 మంది బిసిలను హత్య చేశారని, 800 మంది బిసిలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏపీలో బిసిలకు అనేక సమస్యలు ఉన్నాయని, కృష్ణయ్యకు చిత్తశుద్ధి ఉంటే ఆ సమస్యలపై పోరాడాలని శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టుముక్కల కోటేశ్వరరావు, టిడిపి జోన్-2 మీడియా కోఆర్డినేటర్ గుడాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎత్తిపోతల రూపకల్పనలో గంటా మురళి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - చాట్రాయి : చింతలపూడి ఎత్తిపోతల పథకం రూపకల్పనలో ఘంటా మురళి చేసిన కృషి మరువలేనిదని నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు కొనియాడారు. శుక్రవారం చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి పుట్టినరోజు సందర్భంగా కామవరపుకోటలోని వారి నివాసానికి వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం కాపా మాట్లాడుతూ. గంటా మురళి సామాన్య కుటుంబంలో పుట్టి పెరిగి చింతలపూడి శాసనసభ్యుడిగా ఎన్నికై ఎత్తిపోతల పథకం రూపకల్పనలో మంజూరు చేయించడంలో శాసనసభ్యుడిగా క్రియాశీలకమైన పాత్ర పోషించారని కొనియాడారు. చరిత్రలో ఎన్నటికీ మరువలేనిదన్నారు. పాలకుల నిర్లక్ష్యం వైఖరి వలన పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని తెలుగుదేశం పార్టీ అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే చింతలపూడి ఎత్తిపోతల పథకానికి మోక్షం కలుగుతుందని మూడు జిల్లాల్లో లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు రైతు నూజివీడు నియోజకవర్గ మాజీ అధ్యక్షులు అక్కినేని చందు చాట్రాయి మాజీ ఎంపీపీ కందుల కృష్ణ తెలుగు రైతు మహిళా జిల్లా కార్యదర్శి మాదాసు చంద్రకళ పర్వతాపురం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు ఆరుగొలనుపేట నాయకులు పానుగళ్ళ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డిపాజిట్ దారులందరికీ న్యాయం చేస్తాం

విశాలాంధ్ర-టి నరసాపురం: టి నరసాపురం సొసైటీలో డిపాజిట్ దారులందరికి రెండుమూడు నెలల్లో న్యాయం చేస్తామని కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ యం.రవికుమార్ తెలిపారు. స్థానిక సొసైటీ వద్ద శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిపాజిట్ దారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే బాధ్యులకు చెందిన ఆస్తులను జప్తు చేశామని, డిక్రీ పొందిన అనంతరం వాటిని వేలం ద్వారా విక్రయించిన నగదుతో పాటు రైతులు రుణాలు పొంది కాలం గడిచినా చెల్లించని నగదు వసూలు చేసి, డిపాజిట్ దారులకు చెల్లిస్తామన్నారు. ఇందుకోసం పీఏసీఎస్ సిబ్బందిని రైతులు నుంచి రుణాలు వసూలు చేసేందుకు నియమించామని ఆయన తెలిపారు.

31న భీమవరంలో ఎమ్మెల్సీల సదస్సు

విశాలాంధ్ర-భీమవరం: శాసనమండలిలో ఎమ్మెల్సీలు పాటించవలసిన విధి, విధానాలపై భీమవరంలో ఎమ్మెల్సీల రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ తెలిపారు.శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని శాసనమండలి చైర్మన్ క్యాంపు కార్యాలయం నందు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ లతో కలిసి ఎమ్మెల్సీల సదస్సు నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ మాట్లాడుతూ శాసనమండలి విధి, విధానాలు, క్వశ్చన్ అవర్, షార్ట్ డిస్కషన్స్, సభలో సభ్యులు వ్యవహరించవలసిన తీరు, అనుసరించవలసిన నిబంధనలు, సూచనలు, తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎమ్మెల్సీలతో సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు.

లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని ఏలేశ్వరం చైర్ పర్సన్ అలమండ సత్యవతి అన్నారు. ఆమె శుక్రవారం పట్టణంలో పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ని విపత్కర పరిస్థితులు ఎదురైనా జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కొనసాగించిందని హర్షం వ్యక్తం చేశారు. వైకాపా జిల్లా కార్యదర్శి అలమండ చలమయ్య మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం అందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దళే కిషోర్, సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, దేగల వెంకటరమణ, కోరాడ ప్రసాద్, వాగు బలరాం, కమిషనర్ కే శ్రీనివాస్ లబ్ధిదారులు ఉన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీసేందుకు బాలోత్సవాలు

విశాలాంధ్ర-దేవరపల్లి: విద్యార్థులలో నైపుణ్యాన్ని ప్రతిభను వెతికి తీయటానికి బాలల ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు పేర్కొన్నారు. దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం దేవరపల్లి మండల బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాలోత్సవం ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ బలుసు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ దేశ సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాన్ని వెతికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కమిటీ కన్వీనర్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ దేవరపల్లి మండలంలో గల బాలల సంబరానికి మండలంలో గల ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్ల నుండి అత్యధిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ బాల ఉత్సవం నిర్వహణకు తన భార్య విజయలక్ష్మి 25వేల రూపాయలు బాల ఉత్సవ నిర్వహణకు ఆర్థిక సహాయం అందించాలని తెలిపారు. ఈ చెక్కును ఎంపీపీ దుర్గారావుకు విజయలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ తన పేరున ఉన్న వ్యవసాయం భూమి ఆదాయంలో 25వేల రూపాయలు బాలోత్సవం కమిటీకి అందించినట్లు తెలిపారు. అంతకుముందు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సాబ్జి చిత్రపటానికి బాలోత్సవం కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం బి. శ్రీలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజనలో దళారీ వ్యవస్థ ఉండదు

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ కౌసల్య యోజన పథకంలో దళారీ వ్యవస్థ ఉండదని కొత్తపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ అన్నారు. ఆలమూరు మండలంలోని శుక్రవారం విశ్వకర్మ యోజన పథకంపై సత్తిబాబు పలు కులవృత్తుల వారికి అవగాహన కల్పించారు. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇది క్యాబినెట్ ఆమోదం పొందిందిన గొప్ప సంక్షేమ పథకమని,ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా,వ్యవసాయం తర్వాత చేతివృత్తులు దేశానికి వెన్నెముకగా నిలిచాయని అటువంటి చేతివృత్తులకు చేయూతగా ప్రధానమంత్రి విశ్వకర్మ కౌసల్య యోజన నిలిచిందన్నారు. ఇందులో కులమతాలకు అతీతంగా బిసి, ఎస్సీ, ఎస్టీ, ఓసి, మైనారిటీ, తదితరులు అందరూ లబ్ధిదారులుగా ఉన్నారన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

25వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర - ఏలేశ్వరం : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారం 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న దీక్షను ఉద్దేశించి అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్స్ సంఘం సెక్టార్ అధ్యక్షురాలు కాకరపల్లి సునీత మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సమస్యలు పరిష్కరించాలి తప్ప కవ్వింపు చర్యలకు పాల్పడితే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘనాయకులు ఎన్. అమరావతి, జె. రాణి, పి. నూకరత్నం, ఆర్ రత్నకుమారి, కే రమ్య, పి గంగాభవాని, బి జ్యోతి, జి పార్వతి తదితరులు ఉన్నారు.

అక్రమ తొలగింపులపై పిడి కార్యాలయం ముట్టడి

విశాలాంధ్ర - కాకినాడ : రాజకీయ కారణాలతో అక్రమంగా తొలగించిన వివోఏ (యానిమేటర్లను)లను విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాకినాడ డిఆర్డిఏ పిడి కార్యాలయాన్ని సిఐటియు ఆధ్వర్యంలో వివోఏలు ముట్టడించారు. త్రీటౌన్ సీఐ భగవాన్ అభ్యర్థన మేరకు వెలుగు అధికారులను లోపలికి అనుమతించారు. ఈ సందర్భంగా కనీస వేతనం 26వేలు చెల్లించాలని, నేరుగా వివోఏల ఖాతాలో వేతనాలను జమ చేయాలని, రాజకీయ, అధికారుల వేధింపులు అరికట్టాలని, మూడేళ్ల కార్ల పరిమితి సర్కిలర్ను తక్షణం రద్దు చేయాలని, కాజులూరు, కాకినాడ రూరల్‌లో మండలాల్లో అక్రమంగా తొలగించిన 17మందిని తక్షణం విధులలోకి తీసుకోవాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ వెలుగు వివోఏ ఉద్యోగుల సంఘం నాయకురాలు కె గంగాభవాని, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషుబాబ్జి మాట్లాడుతూ, గత నాలుగేళ్లలో అనేకసార్లు పిడీ కార్యాలయంలో వివోఏల సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చినా, ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు కాబట్టే పిడి కార్యాలయాన్ని ముట్టడించాల్సిన వచ్చిందని తెలిపారు. రాజకీయ కారణాలతో కాజులూరులో ఏడుగురిని, కాకినాడ రూరల్‌లో పది మందిని అక్రమంగా తొలగించారని, ఇచ్చే 8వేల వేతనం సైతం నెలల తరబడి బకాయి పెడుతున్నారని, అది కూడా నేరుగా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో వివోఏల పాత్ర కీలకమైందని, స్త్రీ నిధి విజయవంతం అవడంలో మాకృషిని ప్రభుత్వం గుర్తిచడంలేదని వాపోయారు. సమస్యలను జిల్లా అధికారులు పట్టించుకోకపోతే ఇదే పీడీ కార్యాలయం వద్ద 6వతేది నుండి రిలే నిరాహార దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు మేరీ, సిఐటియు జిల్లా నాయకులు మెడిశెట్టి వెంకటరమణ, దుమ్ముల మేరీ, సాధనాల పద్మ, కె ఈశ్వరిభాయ్, ఎం రామలక్ష్మి, కె సత్యవేణి, ఎన్ దేవి తదితరులు నాయకత్వం వహించారు.

ఓటు పై అవగాహన

విశాలాంధ్ర-తాళ్ళపూడి : కొవ్వూరు నియోజక వర్గం లోని వివిధ గ్రామాలలోని కూడళ్లలో ప్రజలందరికీ తమ ఓటు ఎవరికి వేసామో, తప్పుగా పడిందా లేక ఒకరికి వేస్తే మరొకరికి వెళ్లిందా అనే వారి సందేహాలను తీర్చడం కోసం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్, కొవ్వూరు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, తహసిల్దార్ తాళ్లపూడి వారి ఆదేశాలతో తాళ్లపూడి మండలంలో ఈ.వి.యం, వి.వి. పాట్ లతో ఓటింగ్ వేయుట మరియు వేసిన ఓటు ఎవరికి వెళ్తుంది అనే విషయాల గురించి డెమో మెషిన్‌ల ద్వారా గజ్జరం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ కో ఆర్డినేటర్ జోడాల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వచ్చి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు అని ఈ నెల 12 వరకు మన మండలం లో డెమో మెషీన్లు ఉంటాయి అని వాటి ద్వారా తెలుసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు, ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అందని మధ్యాహ్న భోజనం

విశాలాంధ్ర - సీతానగరం: మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సిబ్బంది సమ్మె సమర శంఖం పూరించడంతో అతి కష్టం మీద వివిధ మార్గాల ద్వారా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అధ్యాపకులకు అందించారు. ఈ భోజన సమయంలో సిబ్బంది లేక పోవడంతో ఉపాధ్యాయులే విద్యార్థులకు భోజనం వడ్డించారు. సమ్మె ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సదుపాయంలో అనేక ఇబ్బందులు తలెత్తుతాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించి విద్యార్థుల భోజనానికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుపేదలకు మెరుగైన వైద్యం

విశాలాంధ్ర - జగ్గంపేట : నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని కాకినాడ జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమంలో రఘురామ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష 1 ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది నిరుపేదలకు మెరుగైన వైద్యం అందిందని అదే స్పూర్తితో సురక్ష 2 కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సర్వసిద్ధి నుకరత్నం, అత్తులూరి శ్రీనివాసు, వైద్యులు శ్రీరామ్, పూజా, ఆరోగ్య సిబ్బంది, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏ ముహూర్తాన శంకుస్థాపన చేశారో పగిలి పోతున్నాయి

విశాలాంధ్ర - జగ్గంపేట : ఏ ముహూర్తాన తాళ్లూరు లిఫ్టుకు శంకుస్థాపన చేశారో స్విచ్ ఆన్ చేస్తే పైపులు పగిలి పోతున్నాయి అంటూ పరోక్షంగా మాజీ సీఎం చంద్రబాబుపై వైసిపి జగ్గంపేట నియోజకవర్గ ఇంఛార్జి తోట నరసింహం విమర్శలు చేశారు. వైఎస్సార్ పెన్షన్ కానుకను, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన సత్తా నాకు మాత్రమే ఉందని, నన్ను విమర్శించిన నాయకులకు సత్తా లేదని మండిపడ్డారు. ఆనాడు వైఎస్సార్ 70 రూపాయల పెన్షన్‌ను, 200 రూపాయలు చేశారన్నారు. ఈనాడు వారి తనయుడు సీఎం జగన్ 2 వేలు రూపాయల పెన్షన్‌ను 3 వేలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అత్తులూరి నాగబాబు, కాకినాడ జిల్లా జెసిఎస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్, పిఎసిఎస్ చైర్మన్ బుర్రి చక్రబాబు, ఎంపిడిఓ వసంత్ కుమార్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా వైకాపా పరిపాలన

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రజలందరికీ సుపరిపాలన అందిస్తున్న దేశంలోనే ఏకైక నాయకుడు సీఎం జగన్ అని కాకినాడ ఎంపి వంగా గీత విశ్వ నాథ్, పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. కొత్తపల్లి మండలం ఎండపల్లి గ్రామంలో ఎంపి నిధులు రు.25 లక్షల రూపాయిలు నిధులతో రామాలయం నిర్మాణానికి ఎంపి గీత, ఎమ్మెల్యే దొరబాబులు శంకుస్థాపన చేశారు. శివాలయం వీధిలో అరబిందో ఫార్మా కంపెనీ నిధులు రు.30లక్షలతో సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జల జీవన్ మిషన్ నిధులు 93.60 లక్షల రూపాయిలతో ఇంటి కుళాయి ద్వారా స్వచ్ఛమైన నీరు అందించే విధంగా నూతనంగా వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం అంటే ఏమిటో తెలిపిన నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే సీఎం జగన్ అని అన్నారు. ఎంపి వంగా గీత మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఆంధ్రప్రదేశ్ అనే విధంగా ప్రపంచానికి పరిచయం చేసిన సీఎం జగన్ అని అన్నారు. ఎంపీపీ కారే సుధా, వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, శెట్టి బత్తిన సురేష్ కుమార్, వైసీపీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, రాష్ట్ర సీనియర్ నాయకుడు రావు చిన్నారావు, గింజల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంటుపడిన కాకినాడ అభివృద్ధి

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రంలో అత్యంత అవినీతిపరుడు చేతిలో కాకినాడ నగరం ఉందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చేస్తున్న అవినీతి, దౌర్జన్యం, దోపిడీతో కాకినాడ నగర అభివృద్ధి కుంటుపడిందని కాకినాడ మాజీ ఎమ్మెల్యే వనమాల వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. కాకినాడ నగర ప్రజలకు ఎల్లప్పుడు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని కొండబాబు పేర్కొ న్నారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో వనమాడి విలేకరులతో మాట్లాడుతూ కాకినాడకు సీఎం జగన్ వచ్చి వెళ్లటం వలన నగరపాలక సంస్థకు రెండు కోట్ల రూపాయలు వృధా అయ్యిందన్నారు. అన్ని వర్గాలతో పాటు నేడు పించను దారులను కూడా జగన్ మోసం చేశాడని అన్నారు. ద్వారంపూడి చేసిన ప్రతి అవినీతిని సాక్ష్యాలతో సహా నిరూపించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, పలివెల రవి, తుమ్మల రమేష్, కొల్లాబత్తుల అప్పారావు, ఒమ్మి బాలాజీ, సీకోటి అప్పలకొండ, గుజ్జు బాబు, బంగారు సత్యనారాయణ, బండి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి అయోధ్య శ్రీరాముని దివ్య అక్షింతలు

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం, గ్రామంలో ప్రతీ ఇంటికి అయోధ్య శ్రీరాముని దివ్య అక్షింతల వితరణలో పాల్గొని అందరికి అందజేసిన మహిళలు. గడపగడపకు రామమందిరం చిత్రపటాలు ఆహ్వాన కరపత్రాలు అక్షింతలు అందజేత మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని దివ్య పూజ అక్షింతలను వితరణ కార్యక్రమ నిర్వాహికులు ఆర్ఎస్ఎస్ కార్యకర్త.గంధ్రోతు వీరగోవిందరావు ఆధ్వర్యంలో రెండోవ రోజు శుక్రవారం రామ భక్తులు హిందువులు మహిళలు ప్రతీ ఇంటింటికి వెళ్లి అందజేశారు గ్రామంలోని స్థానిక పంచాయితీ వీధి శ్రీ రామాలయం నుండి శోభాయాత్రగా బయలుదేరి పెద్దచెరువు గట్టు మీదుగా సుబ్రహ్మణ్యస్వామివారి గుడి. రామాలయాలు శ్రీ ఏరిణమ్మతల్లీ అమ్మవారి ఆలయం..విఘ్నేశ్వరస్వామివారి ఆలయాలను దర్శించి మహిళలు యువకులు విద్యార్థులు భక్తులు కాషాయ జెండాలతో రామనామకీర్తలను అలపిస్తూ ప్రతీ ఇంటికి వెళ్లి అయోధ్య రామమందిర చిత్రపటాలను.ఆహ్వాన కరపత్రాలను శ్రీరాముని దివ్య అక్షింతలను ప్రతీ కుటుంబ సభ్యులకు అందజేశారు. హిందువులు రామభక్తులు మహిళలు ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వ సుందరంగా ముస్తాబై చరిత్రలలో గొప్పగా నిర్మితమై సిద్ధంగా ఉన్న అయోధ్యలోని శ్రీరాముని భవ్య మందిరం ప్రారంభత్సవం జనవరి 22న జరుగుతుందని తెలిపారు.